ఆస్తిపన్ను వసూలు వేగిరం

రెండు రోజుల్లో రూ.65 లక్షల పాత బకాయిలు వసూలు

జూబ్లీహిల్స్,మార్చి19: ఆస్తిపన్ను వసూలుకు అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపులకు మార్చి 31తో గడువు ముగియనుండడంతో ఆస్తిపన్ను వసూలును వేగిరం చేస్తున్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో సోమవారం రూ.35 లక్షలు, మంగళవారం రూ.30 లక్షలు చెక్‌లను పాత బకాయిదారుల నుంచి వసూలు చేశారు. ఆస్తిపన్ను వసూలుకు వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఆఫర్‌ను అందిస్తున్న అధికారులు పాత బకాయిలపై ప్రధానంగా దృష్టి పెడుతున్నారు. ఎరియర్స్‌పై 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విస్తృతంగా ప్రచారం చేపడుతున్నారు. యూసుఫ్‌గూడ, రహ్మత్‌నగర్, వెంగళరావునగర్, బోరబండ, ఎర్రగడ్డ డివిజన్‌లలో బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లతో పాటు జీహెచ్ ఎంసీ ప్రత్యేక బృందాలు ఆస్తిపన్ను వసూలు చేపడుతున్నారు.

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఆయా బృందాలతో ఏఎంసీ కమల్, ఇన్‌చార్జి ఏఎంసీ బాల్‌రాజ్ ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారు. ఈ ఏడాది రూ.33.73 కోట్ల ఆస్తిపన్ను వసూలు లక్ష్యంతో అధికారులు ముందుకెళ్తున్నారు.

యూసుఫ్‌గూడలో ప్రత్యేక బృందాలతో కలిసి ఆస్తిపన్ను వసూలు చేస్తున్న ఏఎంసీలు కమల్, బాల్‌రాజ్

నష్ట పరిహారం చెల్లించాలి

హిమాయత్‌నగర్,మార్చి19: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కురుస్తున్న వర్షాల వల్ల చేతికి వచ్చిన పంటలు దెబ్బతిన్నాయని ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వరి,మొక్కజొన్న, పొగాకు, వేరు శనగ, మిర్చి, గోధుమ, కూరగాయలు,ఉల్లి వంటి పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.అకాల వర్షం వల్ల నిజామాబాద్,సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, రంగారెడ్డి,మెదక్ జిల్లాలో అధిక శాతం పంటలు దెబ్బతిన్నాయని, పంటల నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.25 వేలు,మృతి చెందిన రైతుల కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

గుండె పోటుతో.. పాదచారి మృతి

బండ్లగూడ,మార్చి 19: గుండెపోటుతో పాదచారి మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కిశోర్ కృష్ణ పంబలి అనే వ్యక్తి మంగళవారం ఉదయం డైరీ ఫాం చౌరస్తా వద్ద ఫుట్‌పాత్‌పై నడుచుకుంటు వెళ్తున్న క్రమంలో ఆయన ఒక్కసారిగా కుప్పకులిపోయాడు. దీంతో స్థానికులు అతడికి సీపీఆర్ చేస్తూ 108,పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న వైద్య సిబ్బంది పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఓటు వేసేలా అవగాహన కల్పించాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న యూసీడీ సిబ్బంది

జూబ్లీహిల్స్,మార్చి19: విద్యార్థులు 18 ఏండ్లు నిండగానే ఓటరుగా నమోదు చేయించుకోవాలని యూసీడీ యూసుఫ్‌గూడ సర్కిల్ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ హిమబిందు పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఎర్రగడ్డలోని శాంతినికేతన్ మహిళా కళాశాలలో విద్యార్థులకు 'స్వీప్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వంద శాతం ఓటింగ్ నమోదు చేసేందుకు యువతీ యువకులు కృషి చేయాలని యూసీడీ సిబ్బంది కోరారు. ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్కరూ పోలింగ్‌లో పాల్గొనడంతో పాటు అర్హులు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రశాంత్, వెంకటయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

27 మంది విద్యార్థులు ఎంపిక

మహవీర్ కళాశాలలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఎంపికన విద్యార్థులు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 19: విద్యార్థులు తమ లక్ష్యసాధనకు పట్టుదలతో చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మహవీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను చేపట్టారు. ఎక్సెల్ ఆర్ కంపెనీ డిజిటల్ మార్కెటింగ్ రంగంలో ఎంబీఏలో ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు రూ.3.5-4 లక్షల ప్యాకేజీలతో ఎంపిక చేశారు. అలాగే స్పైడర్స్ కంపెనీ బీటెక్ 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంలో కళాశాల నుంచి 22 మందిని రూ. 4.2-4.8 లక్షల ప్యాకెజీతో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి సంరెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఉద్యోగ నియామకాలు పొందడం కళాశాలకు గర్వకారణమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి సంరెడ్డి ధనుంజయ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషశ్రీ, వి.సుబ్బారెడ్డి, ప్రమోద్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కాచిగూడ, మార్చి 19: డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. నింబోలిఅడ్డాలోని రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు గత కొన్ని రోజులుగా కుంగిపోవడంతో ఆ దారిగుండా పోయే పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఫిర్యాదు చేయగా స్పందించిన కార్పొరేటర్ సిబ్బందితో కుంగిన రోడ్డును బాగుచేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రమేశ్‌యాదవ్, లావణ్య, మహేశ్, భీంరాజ్ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీతో..విప్లవాత్మక మార్పు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మాధవి రవికుమార్ తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ,మార్చి 19: సమాజ పోకడలలో విప్లవాత్మక మార్పు ఫొటో గ్రఫీదని, అనేక అర్థాలు, సమాచారం ఇస్తున్నదని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సీనియర్ ప్రొ. డా. మాధవి రవికుమార్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బీఎస్సీ అగ్రికల్చర్ ఫైనలియర్ విద్యార్థులకు ఫొటోగ్రఫీపై నైపుణ్యత వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక ఫొటో వెయ్యి పదాలకు సమానమని, విద్యార్థులకు ఫొటో గ్రఫీలో గల వివిధ అంశాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో డీన్ నరేందర్‌రెడ్డి , డా. ఈశ్వరి, డా. సవిత తదితరులు పాల్గొని విద్యార్థులకు ఫొటోగ్రఫీపై అవగాహన కల్పించారు.

అధ్యక్షుడిగా చెన్నయ్య

బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా తుమ్మల చెన్నయ్య ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంజీవ్ ముదిరాజ్, నరహరి ఆచారి, శ్రీహరి, జె. అరుణ్, నాగేశ్, బోధన శివ, శేఖర్, గణేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.- ఖైరతాబాద్, మార్చి 19 :

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

కామేష్ (ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 19: అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు బిల్డింగ్ పై నుంచి పడి మృతి చెందిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కామేష్(19) కాటేదాన్‌లో నివాసం ఉంటున్నాడు. సోమవారం రాత్రి బిల్డింగ్ పైన నిద్రిస్తున్నాడు. ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి కిందపడి మృతి చెందాడు. ఉదయం లేచి చూడగా కామేష్ రక్తం మడుగులో పడి ఉండడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న ఆమోదగిరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రిలో ఆవరణలో కొలువుదీరిన ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం 36వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం నిత్య హోమం, అభిషేకం, పల్లకీ సేవ తదితర పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అపోలో గ్రూప్ వైర్మన్ డా. ప్రతాప్ సి రెడ్డి దంపతులు, వైస్ చైర్ పర్సన్ ప్రీతారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంగీతారెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

- బంజారాహిల్స్,మార్చి 19

పాటించని ప్రభుత్వ నిబంధనలు

శంషాబాద్ రూరల్, మార్చి 19 : ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పాఠశాలను కొనసాగిస్తున్న ట్రినేట్రి మోడల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం పాఠశాల ఆవరణలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు సూర్యప్రకాశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పాఠశాల యాజమాన్యం ఈ నెల 15 నుంచి మధ్యాహ్నం వరకు పాఠశాలను నిర్వహించాలని ఆదేశాలు ఉన్నా వాటిని పట్టించకోకుండా సాయంత్రం వరకు నడిపించడమే కాకుండా పాఠశాలలో పాఠ్యపుస్తకాలు , దుస్తులు, బూట్లు ఇతర సామగ్రిని అమ్ముతూ పూర్తిగా వ్యాపారంగా మార్చారని వివరించారు. పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలలో అమ్ముతున్న పాఠ్యపుస్తకాలను విద్యశాఖ అధికారులు సహకారంతో ఎంఈవో కార్యాలయానికి తరలించారు.కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

మండలంలోని నర్కూడ గ్రామంలోని ట్రినేట్రి మోడల్ పాఠశాలలో అమ్ముతున్న పాఠ్యపుస్తకాలు

నేతకానిలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఖైరతాబాద్, మార్చి 19 : రాష్ట్ర వ్యాప్తంగా అనేక సామాజిక వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ నేతకాని వర్గాలను విస్మరించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సామాజికవర్గాలను కలిపి 37 మంది వివిధ కార్పొరేషన్లకు చైర్మన్ పదవులు సైతం కేటాయించింది, కాని 20లక్షల జనాభా కలిగి ఉన్న ఎస్సీ నేతకానిలకు కనీసం గుర్తింపు ఇవ్వలేదు. నామినేషన్ పదవులు కేటాయించలేదు. ఇప్పటికైనా నేతకానిలకు గుర్తింపు ఇవ్వకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో 20లక్షల మంది జనాభా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేస్తారు.

- దుర్గం రాజేశ్, రాష్ట్ర అధ్యక్షులు, నేతకాని మహర్ సంక్షేమ సంఘం

కళామతల్లి ఆశీస్సులతో..

నటుడు మురళీమోహన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

జూబ్లీహిల్స్,మార్చి19: సీనియర్ నటుడు మురళీ మోహన్ తెలుగు చలనచిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలుగు సినిమా వేదిక సంయుక్తాధ్వర్యంలో పండితుల వేదమంత్రాలతో ఘనంగా సత్కరించారు. నగరంలోని ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య జంగా, వీస్ విజయ్ వర్మ పాకలపాటి, నిర్మాతల మండలి అధ్యక్షులు దామోదర ప్రసాద్, కార్యదర్శి ప్రసన్న కుమార్, వ్యాపారవేత్త కోగంటి సత్యంతో పాటు 20 మంది యువ కథానాయకలు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. అట్లూరి పూర్ణచంద్రారావు చేతులమీదుగా 33వ ఏట కళామతల్లి ఆశీస్సులు పొంది తాను నటుడిగా రంగప్రవేశం చేయడంతో పాటు వ్యాపార రంగంలో కూడా విజయవంతంగా రాణించగలిగానని.. ఇంతకాలం తనకు తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఇటీవల జరిగిన ఎన్నికలలో వీరశంకర్ అధ్యక్షుడిగా విజయం సాధించిన తెలుగు దర్శకుల సంఘం కార్యవర్గాన్ని.. శుభోదయం సుబ్బారావు నేతృత్వంలో విజయం సాధించిన తెలంగాణ మూవీ టెలివిజన్ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని మురళీ మోహన్ సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముంబై నటీమణులు దని బోస్, అనీషా ముఖర్జీ, రోజా భారతి, సౌమ్య జాను, ముంతాజ్ తదితర వర్ధమాన నటీమణులు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

అన్ని బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

ముషీరాబాద్: కులవృత్తులు కలిగిన అన్ని బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన 13 బీసీ సంఘాల సమావేశంలో పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ.. వెనుకబడిన కులాల సంక్షేమ, అభివృద్ధి కోసం ప్రతి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అవసరమైన నిధులు కేటాయించాలన్నారు.

కల్తీ ఉత్పత్తులపై .. ఎస్‌వోటీ దాడులు

శంషాబాద్ రూరల్, మార్చి 19 : ఆహార ఉత్పత్తుల కల్తీ నిల్వలు చేయడమే కాకుండా వాటిని అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు సదరు నిల్వలపై దాడులు చేశారు. అక్రమంగా నిల్వ చేసిన వాటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఓ వ్యక్తిని అరెస్టు చేసి ఆర్‌జీఐఏ పోలీసులకు అప్పగించిన ఘటన మంగళవారం శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని సింప్లెక్స్ సమీపంలో బాలాజీ కంపెనీ పేరుతో నకిలీ వస్తువులు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కంపెనీపై దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన, కాలం చెల్లిన ఆహార ఉత్పత్తుల కల్తీలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 18 రకాల 771 లీటర్ల సాసులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాలం చెల్లిన వాటిపై కొత్త తేదీలు అతికించి మార్కెట్‌లో అమ్ముతున్న వాటిని సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాల్‌రాజు వివరించారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

బండ్లగూడ,మార్చి 19: పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పరీక్ష కేంద్రంతో పాటు పలు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు.

హైదర్‌షాకోట్ గ్రామంలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర

సీసీ రోడ్డు పనుల పరిశీలన

గోల్నాక, మార్చి 19: అంబర్‌పేట డివిజన్ ప్రేమ్ నగర్‌లో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ పరిశీలించారు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.

ఎండలో హాయ్..హాయ్: గండిపేట చెరువు.. ఆ పక్కన ఉద్యానవనం.. ఇంకేముంది పర్యాటకులను ఆకర్శిస్తున్నది. మండువేసవిలో కూడా గండిపేట చెరువు నీళ్లతో కళకళలాడుతున్నది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చెరువు పక్కన ఏర్పాటు చేసిన పార్కు పర్యాటకులను ఆకట్టుకుంటున్నది. దానిలో భాగంగా మంగళవారం ఇలా సేద తీరుతూ.. ఫొటోలు దిగుతూ ఆనందంలో పరవశించిపోతున్నారు.

మురుగు నీటి సమస్యకు పరిష్కారం

ముషీరాబాద్, మార్చి 19: రాంనగర్ ఈ సేవ వద్ద ప్రధాన రోడ్డుపై మురుగు నీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఏడాది కాలంగా కొనసాగుతున్న మురుగు నీటి లీకేజీతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక లైన్ ఏర్పాటుతో సమస్య పరిష్కారానికి నోచుకుంది. ఎమ్మెల్యే ముఠా గోపాల్ చొరవతో నిధులు మంజూరయ్యాయి. మూడు రోజుల క్రితం పనులు చేపట్టిన జలమండలి అధికారులు యుద్ధ ప్రాతిపదికన నూతన పైపులైన్‌ను ఏర్పాటు చేసి మురుగు నీటి లీకేజీ సమస్యను పరిష్కరించారు. సమస్య పరిష్కరించినందుకు ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

రాంనగర్ ఈ సేవ వద్ద పైపులైన్ ఏర్పాటు పనులు చేపడుతున్న దృశ్యం

మరిన్ని పరిశోధనలు చేపట్టాలి

- ప్రముఖ పేటెంట్ నిపుణులు శుభాజిత్‌సాహా

వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 19 : ఉద్యాన రంగంలో మేధో సంపత్తి హక్కులతో ఉపాధి అవకాశాలు మెరుగు, అధిక అవకాశాలు, ఆదాయం మెరుగవుతాయని ప్రముఖ పేటెంట్ నిపుణులు శుభాజిత్‌సాహా అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యాన రంగంలో మేధో సంపతి హక్కుల ఆవిష్కరణతో అధిక ఆదాయం లభించనున్నదని , తెలంగాణలో అద్భుత ఆవిష్కరణలు జరుగుతున్నాయని వాటిలో మేధో సంపత్తిని హక్కులుగా మార్చేందుకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. భౌగోళిక గుర్తింపునకు అనువైన అంశాలు , విధానం పొందిన ఉత్పత్తుల వివరాలు దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తులు, పంటలలో రైతులు , 20-30 శాతం అధిక లాభాలు , మార్కెట్ ధరలు పొందుతున్నారన్నారు. మరో 8 నుంచి 10 ఉద్యాన పంటలు భౌగోళిక గుర్తింపునకు అనువుగా ఉన్నాయన్నారు. విశ్వవిద్యాలయాలు , రైతులు, ప్రభుత్వం కలిసి కట్టుగా ముందుకొస్తే రాష్ట్రం నుంచి అనేక ఉత్పత్తులను భౌగోళిక గుర్తింపులు ఉన్న ప్రదేశాలలో టూరిజంకు అవకాశాలు ఉంటాయన్నారు. డీన్ డా, రాజశేఖర్ మాట్లాడుతూ.. పరిశోధనలో సృజనాత్మకత అంశాలు రైతులకు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాన్ని వెతికే దిశగా పరిశోధన చేపట్టాలని ఆయన సూచించారు.

రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ ప్రశాంత్ ,టి. సురేష్ కుమార్, అశ్వినికుమార్ ,శ్రీనివాస్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లీగల్ పీఆర్ హెడ్ శుభాజిత్ సాహా తదితరులు

PUBLIC NOTICE (PURCHASE OF HOUSE)

It is inform all the Public that my client I. P KASHA RAM SHARMA S/o P JAGADISH PRASAD SHARMA R/o H.No. 9-164/2/53, Balaji Nagar, Laxmiguda, Katedan, Rajendra Nagar Mandal, Ranga Reddy District, T.S, have entered into an House Bearing No. 4-7-156/11/A/2, PTI No. 10604380000 in survey no. 357, admeasuring 121 square yards Equivalent to 101.15 Square meters, with a built up area of 240.00 square feet of ACC., situated at Attapur Village, GHMC Rajendra Nagar Circle, Ranga Reddy Dist, T.S, Original Rectification Deed, Doct. No.2426/2024 dt. 15-03-2024, Registered at SRO Rajendranagar, and Sale Deed document bearing no. 1611/2014 dt: 03- 03-2014 Registered at SRO Rajendranagar from its owner MR. KAMATA RAJENDAR REDDY S/o K YADI REDDY, R/o H.No. 1-3 Siramnagar, Near Hanuman Temple, Moinabad, Mandal, Ranga Reddy District, T.S, and paid a Sum of Rupees towards advance. Any Person or persons have any objection for above said transaction may approach to my office with all relevant documents within (7) Seven days from the date of this publication, failing which no complaint shall be entertained and my client proceed for registration.

Sd/- **K. SATYANARAYANA**
Advocate
1-3-33, Budvel, Rajendra Nagar, Ranga Reddy District, Telangana State.
Ph. No. 9440039317.

GENERAL NOTICE

Under the instructions of my client Datla Ravi Varma, S/o. Datla KSN Varma, H.No. 8-3-167/K/3132/501, ETN Sneha Residency, Kalyan Nagar-3, Telephone Exchange, Hyderabad, Rangareddy. I issue this public notice as follows:

My client intends to purchase the below mentioned schedule property from Smt. Gaddipati Rama Devi, W/o. Veera Vara Prasad. For a valuable sale consideration. Purchased the Property by vide Document No. 1912/2000. From her Vendor M/S KSK Farms & Resorts Ltd.

My client is now invited the public at large that to submit their objections, if any, for sale of the schedule property to my client within 7 days from the date of this publication. Failing which, my client will treat that there are no objections and proceed with the sale transaction.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of land bearing Farm Unit Number 73, In Sy.No. 634, 638, 639, 640 & 641, Situated at Shamshabad Village, Shamshabad Mandal, RangaReddy District, Farm Land Unit No. 73, admeasuring 500 Sq.Yards, Equivalent to 418 Sq. totally bounded by:

EAST : 30 Feet Road
SOUTH : Farm Land No. 76
WEST : Farm Land No. 74
NORTH : Farm Land No. 72.

Sd/- **B.V. MADHAVA REDDY,** Advocate
H.No. 5-4-1452, Plot No. 25(w) II, Saradha Nagar, Vanasthalipuram, Ranga Reddy District,
Cell No: 9885655044.